సాక్షి
పశ్చిమగోదావరి

గురువారం । 10 । సెప్టెంబర్ । 2026

బెయిల్‌పై బయటకు వచ్చి..
బెయిల్‌పై బయటకు వచ్చిన ఓ యువకుడు ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. పోలీసులు అరెస్ట్ చేసి రూ.25 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. 8లో ▸

మత్స్యకారులు విల'పింఛెన్'
మత్స్యకారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కష్టాలు తెచ్చిపెడుతోంది. 50 ఏళ్లు దాటిన లబ్ధిదారులు ఎఫ్‌డీఓ సంతకం కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నారు. 8లో ▸

గోల్డ్‌లోన్ కుంభకోణం గుట్టురట్టు
జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడాలో గోల్డ్‌లోన్ కుంభకోణంలో దర్యాప్తు మరింత పుంజుకుంది. ముగ్గురు అధికారులను పోలీసులు అరెస్ట్ చేశారు. 8లో ▸

మద్యాంతర దోపిడీ

మద్యం సిండికేట్‌కు కూటమి సర్కారు చంద్రన్న కానుక షురూ అయ్యింది. మద్యం దుకాణాల రెండేళ్ల లీజు గడువు వచ్చేనెల 2తో ముగియనుంది. మళ్లీ పాతవారికే షాపులు కట్టబెట్టేందుకు చంద్రబాబు పచ్చజెండా ఊపారు. మద్యం టెండర్ల కోసం ఎదురుచూస్తున్న ఆశావహులపై నీళ్లుచల్లుతూ షాపులన్నింటినీ రెన్యువల్ చేస్తామని స్పష్టం చేశారు.

సిండికేట్‌కు చంద్రన్న కానుక
- మద్యం దుకాణాల రెన్యువల్‌కు పచ్చజెండా
- వచ్చేనెల 2తో ముగియనున్న లీజు గడువు
- మళ్లీ పాతవారికే షాపులని స్పష్టం
- ఇప్పటికే రెండుసార్లు మార్జిన్ పెంచిన ప్రభుత్వం
- బాటిల్‌పై అదనంగా వసూళ్లు
- జిల్లాలో 194 మద్యం దుకాణాలు, 27 బార్లు

సాక్షి, భీమవరం: మద్యం ఏరులై పారించడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కారు గత ప్రభుత్వంలోని ప్రభుత్వ మద్యం పాలసీని రద్దు చేసి ప్రైవేట్‌పరం చేసింది. రెండేళ్ల కాలపరిమితిపై జిల్లాలోని 175 మద్యం షాపులను 2024 అక్టోబరు 14న లాటరీ ద్వారా కేటాయించారు. కల్లుగీత కార్మికులకు కేటాయించిన దుకాణాలతో కలిపి వాటి సంఖ్య 194కు చేరింది. మద్యం షాపుల లీజు గడువు వచ్చేనెల 2తో ముగియనుంది.

సిండికేట్‌కు ఫుల్ కిక్కు : సిండికేట్‌కు మేలు చేస్తూ అమ్మకాలపై వ్యాపారులకు 10 శాతం ఉన్న మార్జిన్‌ను గత ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వం 14 శాతం చేసింది. ఈ ఏడాది జనవరిలో మార్జిన్‌ను మొత్తాన్ని 15 శాతంకు పెంచింది. మరోపక్క డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే మద్యం బాటిళ్లపై ఎక్సైజ్‌శాఖ వసూలు చేస్తున్న 15 శాతం ఏఆర్ఈటీని పూర్తిగా ఎత్తివేశారు.

రోజుకు రూ.5 కోట్ల అమ్మకాలు : జిల్లాలో రోజుకు సుమారు రూ.5 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మద్యాన్ని ఏరులై పారించడం ద్వారా అమ్మకాలు పెంచుకునేందుకు ప్రతి నెలా ఎక్సైజ్ అధికారులకు ప్రభుత్వం టార్గెట్లు విధిస్తోంది. రోజువారి సమీక్షలతో ఉక్కిరిబిక్కిరవుతున్న అధికారులు టార్గెట్ కోసం నిబంధన అమలులో చూసీచూడనట్టు ఉండటం సిండికేట్ల ఇష్టారాజ్యంగా మారింది. ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా ఎంఆర్‌పీ ధరకు మించి అమ్మకాలు చేస్తున్నారు. ఒక్కో షాపు పరిధిలో రెండు నుంచి ఐదు వరకు బెల్టులు నిర్వహిస్తున్నారు. లూజ్ సేల్స్, నైట్ పాయింట్లు పేరిట చాలాచోట్ల వేళాపాళా లేకుండా అమ్మకాలు సాగిపోతున్నాయి.

మందుబాబులకు చుక్కలు
తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అంటూ.. ఎన్నికల్లో చెప్పుకొచ్చిన చంద్రబాబు చేతల్లోకి వచ్చేసరికి మందుబాబులకు చుక్కలు చూపిస్తున్నారు. రూ.99 చీఫ్ లిక్కర్ మినహా మిగిలిన బ్రాండ్లపై రెండేళ్లలో బాటిల్ ఎంఆర్‌పీ ధరకు రూ.20లు అదనంగా పెంచారు. మద్యం సేవించే వారిలో అధిక శాతం మంది పేద, మధ్యతరగతి వర్గాల వారే. రూ.99 చీఫ్ లిక్కర్ బ్రాండ్లతో పోలిస్తే దిగువ మధ్యతరగతి వర్గాలు ఎక్కువగా రూ.120ల ఓఏబీ, రూ.130ల మంజీర, రూ. 150 క్లాసిక్ బ్లూ, ఏసీ బ్లాక్, పార్టీ స్పెషల్, సిల్వర్ బ్రాండ్లు, అలాగే మధ్యతరగతి వర్గాల వారు రూ.190ల ఎంసీ, ఐబీ, ఐకానిక్ వైట్, ఆఫ్టర్ డార్క్, రూ.190ల ఎంహెచ్ బ్రాందీ, రూ.230ల 8 పీఎం తదితర క్వార్టర్ బాటిల్స్ కొనుగోళ్లు చేస్తుంటారు. ప్రతి బాటిల్‌పైనా రెండేళ్లలో ప్రభుత్వం రూ.20 పెంచింది. మద్యం సిండికేట్లు రూ.10లు అదనంగా వసూలు చేస్తుండగా, బెల్టుషాపుల్లో రూ.40లు వరకు పెంచి అమ్మకాలు చేస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వం, సిండికేట్ బాదుడుతో బాటిల్ ధర రూ.30లు అదనంగా పెరిగింది.

రెన్యువల్‌కే మొగ్గు
విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో ఇప్పటికే బాగానే ఆర్జించిన సిండికేట్ వర్గాలు గడువు ముగుస్తున్న తరుణంలో నష్టాల రాగం అందుకున్నారు. భారీగా లైసెన్స్ ఫీజులు చెల్లించామని, సేల్స్‌పై 20 శాతం మార్జిన్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం కోత పెట్టడంతో తీవ్రంగా నష్టపోయామంటున్నారు. లీజు గడువు పెంచాలంటూ రాష్ట్రవ్యాప్తంగా లిక్కర్ సిండికేట్ ప్రభుత్వ పెద్దలతో పైరవీలు చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పాతవారికే తిరిగి షాపులు కట్టబెట్టే పనిలో ప్రభుత్వం ఉంది. షాపులన్నింటినీ తిరిగి రెన్యువల్ చేయనున్నట్టు టీడీపీ శిక్షణ తరగతుల్లో చంద్రబాబు స్పష్టంచేశారు.

ఖజానాకు చిల్లు
గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మద్యం షాపులు ప్రభుత్వ అధీనంలో ఉండటంతో నిర్ణీత వేళల్లో మాత్రమే అమ్మకాలు చేసేవారు. షాపుల వద్ద కొనుగోలు చేసి తీసుకువెళ్లిపోవడమే తప్ప పర్మిట్ రూమ్‌లు, బెల్టుషాపులు ఉండేవికావు. మద్యం అమ్మకాలపై వచ్చే ప్రతి పైసా ప్రభుత్వ ఖజానాకు చేరి తిరిగి సంక్షేమం రూపంలో పేదలకు అందేది. కాగా కూటమి పాలనలో మద్యం ఆదాయం చాలా వరకు కూటమి నేతలు, సిండికేటు జేబుల్లోకి వెళ్లిపోతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

న్యూస్‌రీల్

గోదాముల కొరతను అధిగమిస్తాం

ఎఫ్‌సీఐ గొడౌన్‌ను పరిశీలిస్తున్న జేసీ

ఆకివీడు: వచ్చే ఖరీఫ్ సీజన్‌లో గోదాముల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు జేసీ కేఆర్ కల్పశ్రీ అన్నారు. సిద్ధాపురం శివారు నందమిల్లిపాడులోని ప్రైవేట్ ఎఫ్‌సీఐ గోదామును బుధవారం ఆయన పరిశీలించారు. జిల్లాలో బియ్యం నిల్వలకు గోదాముల కొరత ఉందని, గొడౌన్లలో నిల్వల పరిస్థితిని అంచనా వేసి, పంట దిగుబడులు వచ్చేసరికి అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇక్కడి గొడౌన్‌లో నిల్వ, డెలివరీ విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆకివీడులో 20వ నంబర్ రేషన్ షాపును తనిఖీ చేశారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటికే రేషన్ అందించాలని ఆదేశించారు. సివిల్ సప్లయీస్ జిల్లా అధికారి సరోజినీ, ఏఎస్ఓ రవి శంకర్, సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్, తహసీల్దార్ వంశీ, ఇన్‌చార్జి డీటీ ఆంజనేయులు, డీలర్ల సంఘ అధ్యక్షుడు కొట్టుమాణిక్యాలరావు ఉన్నారు.

మావుళ్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మావుళ్లమ్మ ఆలయంలో సంపూర్ణ స్వర్ణమయం ప్రాజెక్ట్ కోసం ఏర్పాటు చేసిన హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. రూ.3,02,696 నగదు, 16.700 గ్రాముల బంగారం లభించాయి. అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఎండోమెంట్ తనిఖీదారు పీఎస్ సాయికుమారి, చైర్మన్ బొండాడ నాగభూషణం ధర్మకర్తలు పర్యవేక్షించారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్
భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అబిద్ ఆలీని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆయనతో పాటు ఉమ్మడి జిల్లా ఏడీపీ చక్రవర్తిని కూడా సస్పెండ్ చేశారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలో మత్తు ఇంజక్షన్లు, అబార్షన్ కిట్ల విక్రయాల నేపథ్యంలో శాఖాపరమైన చర్యలు, పర్యవేక్షణ లోపం కారణంగా సస్పెండ్ చేసినట్టు తెలిసింది.

డీజేలు నిషేధం



మాట్లాడుతున్న డీఎస్పీ రవిచంద్ర

తాడేపల్లిగూడెం: చవితి ఉత్సవాల్లో డీజేలు నిషేధమని డీఎస్పీ యు.రవి చంద్ర తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటులో ముందస్తుగా అనుమతి తప్పనిసరని, మండపాల వద్ద విద్యుత్ భద్రతా ప్రమాణాలు, అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మైక్ వినియోగంలో శబ్ద కాలుష్య నిబంధనలను పాటించాలన్నారు. చెరువులు, కాలువలు వద్ద నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఐ బోణం ఆదిప్రసాద్, ఎస్సైలు బి.శ్రీనివాసు, జె.వెంకట రమణ, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో జెడ్పీ ఉద్యోగి
ఏలూరు టౌన్: జీతాల బకాయిల బి ల్లుల మంజూరుకు సొమ్ములు డిమాండ్ చేసిన ఏలూరు జెడ్పీ సీఈఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మాతంగి పవిత్రన్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా ప ట్టుకున్నారు. ఏ లూరు పాతబస్టాండ్ సమీపంలో బుధవారం ట్రాప్ వేసిన అధికారులు రూ.5 వేలు తీసుకుంటూ ఉండగా అదుపులోకి తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. ఉంగుటూరు డిప్యూటీ ఎంపీడీఓ కార్యాలయంలో మండల కో–ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న సరిపల్లి తేజశ్రీకి 2023 నుంచి జీతాలు నిలిచిపోయాయి. జీతాల బిల్లులను ట్రెజరీకి ప్రాసెస్ చేసేందుకు ఆమె జెడ్పీ సీఈఓ కార్యాలయాన్ని ఆశ్రయించింది. ఇందుకు పవిత్రన్ రూ.5 వేలు డిమాండ్ చేశారు. బాధితురాలు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా.. పక్కా స్కెచ్ వేసి ట్రాప్‌నకు రంగం సిద్ధం చేశారు. ఏసీబీ డీఎస్పీ కృష్ణారావు ఆధ్వర్యంలో బృందం పాత బస్టాండ్ వద్ద మాటువేశారు. తేజశ్రీ నుంచి రూ.5 వేల సొమ్ములను పవిత్రన్ తీసుకుంటూ ఉండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి ఎవరైనా అధికారులు, ఉద్యోగి సొమ్ములు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏసీబీకి ఫిర్యాదు వస్తే అవినీతి అధికారులు, ఉద్యోగులకు ట్రాప్ తప్పదని హెచ్చరించారు.

ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

తణుకులో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజు. చిత్రంలో మురళీకృష్ణంరాజు తదితరులు

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజు

తణుకు అర్బన్: ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్ణయంలో భాగంగా గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. తణుకు లయన్స్ క్లబ్‌లో బుధవారం మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సతీమణి లక్ష్మీకిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తణుకు నియోజకవర్గంలో సుమారు 6 వేల కార్డులు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే అండగా ఉంటారని, అటువంటి కార్యకర్తకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తనూ గుర్తించే కార్యక్రమంలో భాగంగానే ఐడీ కార్డులను అందిస్తున్నారని అన్నారు. నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఇచ్చేందుకు ఐడీ కార్డులు అందిస్తున్నామని, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. తణుకు నియోజకవర్గ పరిశీలకుడు కొట్టు నాగు మాట్లాడుతూ పార్టీ ఐడీ కార్డుతో కార్యకర్తలకు గౌరవం, భద్రత కల్పించిందని అన్నారు.

కక్షగట్టి అక్రమ అరెస్టులు
కూటమి ప్రభుత్వం అసమర్థ పాలనను ధైర్యంగా ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో కక్షగట్టి తన భర్త, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కుమారుడు సునీల్‌కుమార్‌లను అక్రమ అరెస్టు చేసి జైలులో ఉంచారని కారుమూరి సతీమణి లక్ష్మీకిరణ్, సునీల్‌కుమార్ సతీమణి కీర్తి ఆవేదన వ్యక్తం చేశారు.

ఐడీ కార్డులు అందిస్తున్న దృశ్యం

మూడు నెలలుగా తమ కుటుంబం తీవ్ర క్షోభ అనుభవిస్తోందన్నారు. అయినా తాము బెదరబోమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపించిన ప్రేమాభిమానాలతో ధైర్యంగా ఉన్నామని చెప్పారు. కారుమూరి రాజకీయంలో ఉన్నప్పటి నుంచి కుటుంబం కంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతోనే అధిక సమయం గడిపారని అన్నారు.

బలహీనవర్గం నుంచి బలమైన నాయకుడిగా..
బలహీనవర్గం నుంచి వచ్చి బలమైన నాయకుడిగా ఎదిగిన మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును రాజకీయంగా ఎదుర్కొనలేక అక్రమ కేసులో ఇరికించారని పార్టీ నేతలు అన్నారు. పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, పంచాయతీరాజ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలగల సాయిబాబారెడ్డి, జిల్లాపరిషత్ సభ్యులు ఎండీ హబీబుద్దీన్, తణుకు, అత్తిలి, ఇరగవరం మండల అధ్యక్షులు పెనుమర్తి వెంకటరామన్న, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, ఎంపీపీ రుద్రా ధనరాజు, పెనుమత్స సుబ్బరాజు, చోడే గోపికృష్ణ, పెనుమత్స రామరాజు, పొట్ల సురేష్, సబ్బితి రాజేష్, మెహర్ అన్సారీ, నూకల కనకదుర్గ, పెనుమాల రాజేష్, జంగం ఆనంద్‌కుమార్, కలిశెట్టి ప్రకాష్, కొత్తపల్లి చరణ్, ఉండవల్లి జానకి తదితరులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం.. ఆచూకీ లభ్యం
భీమవరం: భీమవరం మండలంలోని చినఅమిరం గ్రామానికి చెందిన ప్రతాప్ అనే 14 ఏళ్ల బాలుడు కనిపించడం లేదంటూ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు భీమవరం టూటౌన్ ఎస్సై రెహమాన్ బుధవారం తెలిపారు. ప్రతాప్ భీమవరం పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత బయటకు వెళ్తున్నానని తల్లికి చెప్పి వెళ్లి ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా బాలుడి ఆచూకీ గుర్తించి, భీమవరం తీసుకువస్తున్నట్టు సీఐ పి.మురళీకృష్ణ చెప్పారు.

'స్థానిక' ఎన్నికలకు ముందస్తు ప్రణాళిక

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్, పంచాయతీరాజ్, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని కలెక్టర్ సీహెచ్ నాగరాణి ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, అన్ని శాఖల మధ్య సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చూడాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి వాటిని సున్నిత ప్రాంతాలుగా గుర్తిస్తూ పటాల రూపకల్పన ప్రక్రియను పూర్తి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి, నిబంధనల ప్రకారం బైండోవర్ చర్యలు చేపడతామని తెలిపారు.

గంజాయి, డ్రగ్స్ అరికట్టాలి
జిల్లాలో గంజాయి, డ్రగ్స్ అరికట్టాలని కలెక్టర్ నాగరాణి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ఎలైట్ యాంటీ నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై జిల్లా ఎస్పీతో సమావేశం నిర్వహించారు. 'డ్రగ్స్ వద్దు..స్కిల్స్ ముద్దు' అనే పోస్టర్ ఆవిష్కరించారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

రోడ్డు భద్రతే లక్ష్యం
జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

పోషకాహార లోపాన్ని నివారించాలి
పోషకాహార లోపాన్ని నిర్మూలించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అన్నారు. 9వ జాతీయ పోషణ మాసం–సెప్టెంబర్ 2026 కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో నిర్వహించారు. వచ్చేనెల 8 వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో జేసీ కేఆర్ కల్పశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం – 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.17-5-29, నరహరిశెట్టి వారి వీధి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.7-7-24/7, శ్రీ సాయి నిలయం, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.సి-1, కుముదవల్లి రోడ్డు, నరసయ్య అగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, ప్రొప్రయిటర్ : పవన్ పుత్ర ప్లాస్టిక్స్, డి.నెం. 17-3-3, గన్నాబత్తుల వారి వీధి, సోనోవిజన్ షోరూమ్ ఎదురుగా, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201. వారు (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.03-05-2024) తేది.02-05-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.25,77,648/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.26.08.2026 నాటికి రూ.34,48,867/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.27.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా" పద్ధతిపై తేది.28-09-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 28-09-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, గుణుపూడి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టరు కాబడిన తేది.04.03.2020 నాటి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1127/2020 ప్రకారం శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆస్తి షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గుణుపూడి ఎస్.ఆర్.ఓ, భీమవరం మున్సిపల్ ఏరియా, గుణుపూడి గ్రామం వద్ద డి.నెం.7-7-24/7, ఆర్.ఎస్.నెం.301/1 లోని ఎ.3.27 సెంట్లు మొత్తంలో ఎ.1.73 సెంట్లులో దక్షిణం వైపున ఎ.0-86.1/2 చ॥గ॥లు మొత్తంలో ఎ.0-13.6/10 సెంట్లు మొత్తంలో 0-06.1/2 సెంట్లు లేదా 314.60 చ॥గ॥లలోని 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. హద్దులు: తూర్పు : అల్లూరి సత్యనారాయణ రాజు గారి స్థలం, దక్షిణం : కే.వి. సత్యనారాయణ రాజు గారి గోడ, పడమర: 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, ఉత్తరం : ఎలిశెట్టి జానకి రామారావు గారి గోడ. ఫ్లాట్ షెడ్యూలు: "శ్రీ సాయి నిలయం" అను పేరు గల బహుళ అంతస్తుల గ్రూప్ హౌస్ లోని రెండవ అంతస్తు నందు 1150 చ॥అ॥లు (కామన్ ఏరియా, కార్ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఎమెనిటీస్‌తో సహా) ప్లింత్ ఏరియాతో గల రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.సి-1. హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ మరియు మెట్లు, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై (రోడ్డు), ఉత్తరం : ఓపెన్ టు స్కై.	19,13,000/-	1,91,300/-	10,000/-	11-09-2026 నుండి 27-09-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణంరాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పల రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ స్కూల్ ప్రక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణంరాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పల రాజు, డి.నెం.2-22-310/242సి, ఫ్లాట్ నెం.101, నిత్యాస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, అడ్డగుట్ట సొసైటీ, విజేత డిగ్రీ కాలేజ్ దగ్గర, జెఎన్‌టియు కూకట్‌పల్లి ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ - 500072. వేరొక చిరునామా: శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణంరాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పల రాజు, ఆర్.ఎస్.నెం.579/1ఇ, ఫ్లాట్ నెం.4, డి.నెం.25-9-225, వార్డు నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానితిప్ప రోడ్డు, భీమవరం మండలం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534202. శ్రీమతి రుద్రరాజు కృష్ణవేణి, భర్త :శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణం రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ స్కూల్ ప్రక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీమతి రుద్రరాజు కృష్ణవేణి, భర్త :శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణం రాజు, డి.నెం.2-22-310/242సి, ఫ్లాట్ నెం.101, నిత్యాస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, అడ్డగుట్ట సొసైటీ, విజేత డిగ్రీ కాలేజ్ దగ్గర, జెఎన్‌టియు కూకట్‌పల్లి ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ - 500072. వేరొక చిరునామా: శ్రీమతి రుద్రరాజు కృష్ణవేణి, భర్త :శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణం రాజు, ఆర్.ఎస్.నెం.579/1ఇ, ఫ్లాట్ నెం.4, డి.నెం.25-9-225, వార్డు నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానితిప్ప రోడ్డు, భీమవరం మండలం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534202. వారు (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.13-01-2025) తేది.13-01-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.31,24,773/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే)+ భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.26.08.2026 నాటికి రూ.39,25,509/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.27.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా" పద్ధతిపై తేది.28-09-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 28-09-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
భీమవరం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.6498/2018, తేది.24.10.2018 ప్రకారం శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణంరాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పలరాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : ఆస్తి షెడ్యూలు : ఆంధ్రప్రదేశ్ - 534202, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం ఎస్.ఆర్.ఓ పరిధి మరియు భీమవరం మున్సిపల్ ఏరియా, గొల్లవాని తిప్ప రోడ్డు, ప్రకాష్ నగర్, ఫ్లాట్ నెం.4, వార్డు నెం.29 వద్ద డి.నెం.25-9-225, ఆర్.ఎస్.నెం.579/1ఇ లోని ఎ.2.02 సెంట్లు మొత్తంలో ఎ.0.45 సెంట్లు విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.4 స్థలంలో 163.33 చ॥గ॥లు విస్తీర్ణంలో ఎలక్ట్రికల్ సర్వీస్ హెచ్ఎస్‌సి నెం.061155తో గల కొత్తగా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది అంతస్తుతో కూడిన భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.6498/2018, తేది.24.10.2018 ప్రకారం శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణంరాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పలరాజు గారికి చెందినది. స్థలమునకు హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 30'-00", దక్షిణం : దంతులూరి లక్ష్మీ గారి ప్లాట్ నెం.15 లోని స్థలం - 49'-00", పడమర : దంతులూరి లక్ష్మీ గారి ప్లాట్ నెం.08 లోని స్థలం - 30'-00", ఉత్తరం : దంతులూరి సత్య సూర్యనారాయణ రాజు గారి ప్లాట్ నెం.03 లోని స్థలం - 49'-00".	30,65,000/-	3,06,500/-	10,000/-	11-09-2026 నుండి 27-09-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

3 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.2-35, ధ్వజస్తంబాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. వేరొక చిరునామా: శ్రీ వరదా అర్జునరావు, తండ్రి: శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.3-40, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, శ్రీనిధి హైట్, ధ్వజస్తంబాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. వారు (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.25-10-2023) తేది.24-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.21,91,040/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల తొంభై ఒక్క వేల నలభై రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.26.08.2026 నాటికి రూ.32,69,918/- (అక్షరాల ముప్పై రెండు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + తేది.27.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా" పద్ధతిపై తేది.28-09-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 28-09-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
తేది.27.05.2022న తణుకు ఎస్ఆర్ఓ, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిస్టరు కాబడిన సేల్ డీడ్ నెం.4032/2022 ప్రకారం శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: ఎ-షెడ్యూలు ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామ పంచాయితీ ఏరియా, పాలంగి గ్రామ ఆర్.ఎస్.నెం.42/ఏ, టీసీవేయబడిన డి.నెం.3-40 లోని 330 చ॥గ॥ల మొత్తంలో 33 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: తూర్పు: వెలివేటి శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తులు - 43.03 అ॥లు, దక్షిణం: మానేపల్లి వరలక్ష్మి గారి ఆస్తి - 69.03 అ॥లు, పడమర : పంచాయితీ రోడ్డు - 42.09 అ॥లు, ఉత్తరం : జాయింట్ లేన్ - 69.03 అ॥లు., బి-షెడ్యూలు ఆస్తి: "శ్రీనిధి హైట్" అను పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ 2వ అంతస్తు నందు 1083 చ॥అ॥ల విస్తీర్ణంతో, కామన్ ఏరియా, కార్ & స్కూటర్ పార్కింగ్‌తో సహా గల రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ నెం.201. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, మెట్లు, కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	19,00,000/-	1,90,000/-	10,000/-	11-09-2026 నుండి 27-09-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (ఋణభారములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించరు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను లేదా CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.96669 09050 వారిని సంప్రదించవచ్చును.

ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ – 2002లోని రూల్ 8(6) ప్రకారం ఋణగ్రహీతలు / డైరెక్టర్ / హామీదారులు / తనఖాదారులు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను.

తేది:27-08-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా